క్లుప్తంగా

బీసీలను చైతన్యం చేయడమే లక్ష్యం

జనగామ రూరల్: రాజకీయాలకు అతీతంగా బీసీలను చైతన్యపరచడమే మన ఆలోచన సమితి లక్ష్యమని సంస్థ రాష్ట్ర కార్యదర్శి గుని గంటి చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం అంబేడ్కర్ చౌరస్తా వద్ద ఉద్యమనాయకుడు కన్నా పర్శరాములు సమితి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బీసీ నాయకుడు కటకం నర్సింగరావు ఆధ్వర్యంలో ఏప్రిల్ 15న హైదరాబాద్‌లో మన ఆలోచన సాధన సమితి ఆవిర్భవించిందని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించబోతున్న ప్రణాళిక గురించి వివరించారు. డాక్టర్ భిక్షపతి, అనిల్ కుమార్, చంద్రయ్య, నరసింహ, రమేష్, రాజు, ఉపేందర్, క్రాంతి, రాజయ్య, జగన్నాథం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కంచెను ధ్వంసం చేసిన వారిపై చర్య తీసుకోవాలి

బచ్చన్నపేట: మండలంలోని భోనకొల్లూర్ గ్రామంలో కేసిరెడ్డిపల్లి రెవెన్యూ శివారులోని భూమిలో పక్క రైతులు కంచెను ధ్వంసం చేసినారని బాధిత రైతు బద్దిపడిగె తిరుపతిరెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన అనంతరం మాట్లాడుతూ తమకు వారసత్వంగా వస్తున్న భూమిని కొందరు అక్రమంగా కబ్జా చేయాలని చూస్తున్నారని తెలిపారు. శనివారం రాత్రి 160 కనీలను కూడా ధ్వంసం చేసినట్లు పేర్కొన్నారు. దీంతో రూ.లక్షల్లో నష్టపోయానని, ఆ వ్యక్తులపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

చేయూత

పాలకుర్తి టౌన్: మండలంలోని శాతాపురం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ దుర్గాని శ్రీను అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం మండల కేంద్రంలోని జనగామ రూట్ శ్రీసోమేశ్వర ఆటో యూనియన్ ఆధ్వర్యంలో శ్రీను కుటుంబానికి రూ.10 వేలు అందజేశారు. తొర్రూ మానికి చెందిన ఆటో డ్రైవర్ అనుముల అంజనేయులు తల్లి రాధమ్మ మృతి చెందగా ఆటో యూనియన్ ఆధ్వర్యంలో రూ.3 వేలు అందజేసినట్లు యూనియన్ అధ్యక్షుడు గిరగాని రవిగౌడ్ తెలిపారు. యాకయ్య, దేవోజీ, కర్ణాకర్, బాలు, జలంధర్, లచ్చయ్య, యాకయ్య, అనిల్, గోనె కిరణ్, వెంకన్న, యాకయ్య, ఎండీ బషీర్, సోమన్న, దర్గాని సురేష్ పాల్గొన్నారు.

మిత్రుడి కుటుంబానికి..

రఘునాథపల్లి: మండలంలోని గబ్బెట గ్రామానికి చెందిన కొడిశాల కుమారస్వామి ఈ నెల 10న సిద్దిపేట హైవేపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించాడు. జనగామ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో తనతోపాటు కలిసి చదువుకున్న స్నేహితులు ఆదివారం రూ.90 వేలు మిత్రుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. గద్దల కిషోర్, రాజయ్య, ఏకాంతం, పరమేశ్వర్, రంజిత్, కిషన్‌రావు, ప్రేమ్, విజయ్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి

జఫర్‌గఢ్: దేశంలో మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాపర్తి రాజు కార్మికులకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో సీఐటీయూ విస్తృత స్థాయి సమావేశాన్ని నల్లతీగల శ్రీనివాస్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాపర్తి రాజు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనం కోసం గతంలో పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి వాటికి బదులుగా కార్మికులను మోసగిస్తూ 4 లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిందన్నారు. కనీస వేతనం సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె హక్కు కాలరాయడం సరికాదన్నారు. 8 గంటల పనిని 12 గంటలకు పెంచి కార్మికులను శ్రమ దోపిడికి గురి చేస్తున్నారన్నారు. జూలై 9న దేశ వ్యాప్తంగా సమ్మెను చేపడుతున్నట్లు తెలిపారు. నాయకులు సుధాకర్, రాజు, రామచంద్రు, సోమశేఖర్, కుమార్, చిరంజీవి, నర్సింగం, మల్లయ్య పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

చిల్పూరు: చిన్నపెండ్యాల సమీపంలో జాతీయ రహదారిపై వెంకటసాయినాథ్ గ్రానైట్ ముందు ఆదివారం తెల్లవారు జామున గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. చిన్నపెండ్యాల గ్రామ పంచాయతీ కార్యదర్శి తొటిరెడ్డి శశికుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై నవీన్‌కుమార్ తెలిపారు. వివరాలకు 87126 85209, 038 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని, మృతుడి వయస్సు సుమారు 50సంవత్సరాలు ఉంటుందని తెలిపారు.

యశ్వంతాపూర్ వాగు వద్ద..

జనగామ రూరల్: యశ్వంతాపూర్ వాగు వద్ద అనుమానాస్పద స్థితిలో ఆదివారం గుర్తుతెలియని శవం లభ్యమైంది. వివరాలిలా ఉన్నాయి.. యశ్వంతాపూర్ వాగు వైపు గొర్రెల కాపరికి ఓ వ్యక్తి మృతదేహం కుళ్లిన స్థితిలో కనిపించింది. దీంతో పోలీసులకు సమాచారం అందించగా.. సీఐ దామోదర్‌రెడ్డి సిబ్బందితో అక్కడకు చేరుకున్నారు. మృతదేహాన్ని పరిశీలించగా సుమారు 50–60 సంవత్సరాల వయస్సు ఉన్న వ్యక్తిగా గుర్తించారు. కుడి చేతికి తాడు, పచ్చ రంగు మొలతాడు, ఎర్రటి రంగు డ్రాయర్, వీకేసీ బ్రాండ్ నల్లటి రంగు 9 సైజ్ చెప్పులు ఉన్నాయని తెలిపారు. వివరాల కోసం 87126 85202, 87126 85260, 87126 85032 ఫోన్ నంబర్ల ద్వారా సంప్రదించాలని సూచించారు.

అసౌకర్యాల ‘కంచనపల్లి’

సమస్యల వలయంలో ప్రభుత్వ పాఠశాల

- శిథిలావస్థలో తరగతి గదులు
- విరిగిన కిటికీలు, తలుపులు
- విద్యార్థులు, ఉపాధ్యాయులకు తప్పని తిప్పలు
- మరమ్మతులు చేయాలంటున్న గ్రామస్తులు, ఉపాధ్యాయులు



శిథిలమైన కంచనపల్లి ప్రాథమిక పాఠశాల



పెచ్చులూడుతున్న స్లాబ్



విరిగిన కిటికీ

రఘునాథపల్లి: గ్రామీణ ప్రాంతాల ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోతుంది. మండలంలోని కంచనపల్లి ప్రాథమిక పాఠశాల అసౌకర్యాలకు ఆనవాలుగా మారింది. పాఠశాలలో తరగతి గదులు శిథిలావస్థకు చేరడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు. ఒకటి నుంచి ఐదు తరగతులు గల పాఠశాలలో ప్రస్తుతం 65 మంది విద్యార్థులు ఉన్నారు. 1980లో నిర్మించిన ఆరు తరగతి గదులు శిథిలావస్థకు చేరి స్లాబ్ పెచ్చులూడుతోంది. పాఠశాల కిటికీలు, తలుపులు విరిగిపోయినా మరమ్మతులు చేయడంలేదు. ఇక వర్షం పడితే విద్యార్థుల అవస్థవర్ణనాతీతం. ఉన్నతాధికారులు స్పందించి పాఠశాలకు మరమ్మతులతోపాటు, నూతన తరగతి గదులు నిర్మించాలని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.

మూతపడిన బడిని తెరిపించిన స్థానికులు

తరగతి గదులు శిథిలావస్థకు చేరడంతో విద్యార్థుల సంఖ్య క్రమేనా తగ్గడంతో రెండేళ్ల క్రితం ఈ పాఠశాల మూతపడింది. గత సంవత్సరం స్థానికులు ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఆయన డిప్యుటేషన్ ద్వారా ఇద్దరు ఉపాధ్యాయులను కంచనపల్లి పాఠశాలకు పంపించి పునఃప్రారంభించారు. ప్రైవేట్ పాఠశాలకు వెళ్లే 26 మంది విద్యార్థులను పాఠశాలలో చేర్పించారు. అప్పటికే విద్యాసంవత్సరం ప్రారంభం కావడంతో విద్యార్థులకు దుస్తులు, పాఠ్యపుస్తకాలు ప్రభుత్వం ద్వారా అందలేదు. దీంతో స్థానికులే విరాళాలు సేకరించి విద్యార్థులకు దుస్తులు, పుస్తకాలు అందించారు.

ఇబ్బందిగా ఉంది



గత సంవత్సరం 26 మంది విద్యార్థులుండగా ఈఏడాది బడిబాట కార్యక్రమం ద్వారా విద్యార్థుల సంఖ్య 65కు చేర్చాం. గదులు శిథిలావస్థకు చేరి స్లాబ్ పెచ్చులూడుతుండడం, గదుల కిటికీలు, తలుపులు విరిగిపోవడం ఇబ్బందిగా ఉంది. మరమ్మతులు చేపట్టాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. అదనపు కలెక్టర్ పాఠశాలను సందర్శించి త్వరలో నిధులు మంజూరు చేస్తామన్నారు.

– సునిత, హెచ్‌ఎం

ఎమ్మెల్యే చొరవతో పునఃప్రారంభం



ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రత్యేక చొరవ తీసుకొని మూత బడిన పాఠశాలను తెరిపించారు. పాఠశాలను మరమ్మతులు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. అదనపు కలెక్టర్ పాఠశాలను సందర్శించి రూ.12 లక్షలతో మరమ్మతులు చేసేందుకు నివేదిక ఇవ్వాలని ఏఈని ఆదేశించారు. త్వరలో మరమ్మతు చేయడంతోపాటు కొత్త హంగులు రానున్నాయి.

– రాపోలు రామ్మూర్తి, స్థానికుడు

ప్రతీఅమ్మాయికి తండ్రి కొండంత ధైర్యం



కొడకండ్ల: విద్యార్థినికి కేక్ తినిపిస్తున్న ప్రిన్సిపాల్



జనగామ: ఫాదర్స్ డే క్రికెట్ పోటీల్లో..

కొడకండ్ల: ప్రతి అమ్మాయికి తండ్రి కొండంత ధైర్యమని టీజీఆర్ఎస్ ప్రిన్సిపాల్ తమ్మి దిలీప్‌కుమార్ అన్నారు. ఆదివారం ఫాదర్స్‌డేను పురస్కరించుకొని గురుకులంలో వేడుకలను నిర్వహించి కేక్ కట్ చేసి విద్యార్థినులకు పంపిణీ చేశారు. తల్లిదండ్రులకు దూరంగా తమ హాస్టల్‌లో ఉంటూ చదువుకుంటున్నవారికి లోటు రాకుండా తామంతా అండగా ఉంటామని ప్రిన్సిపాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఘనంగా ఫాదర్స్ డే..

జనగామ: జాతీయ ఫాదర్స్ డే పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని భాను చంద్రస్వామి వివేకానంద విద్యాలయంలో ఆదివారం బాక్స్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. మల్లేశ్, జహంగీర్, కామేష్, జమాల్, సతీష్, క్రాంతి, హరినాథ్, మహేష్, నర్సింగ్, నరేష్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లతో పేదల అభివృద్ధి



పనులను ప్రారంభిస్తున్న బేబి శ్రీనివాస్

జఫర్‌గఢ్: పేదలు అభివృద్ధి చెందాలనే ఆలోచనతోనే ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించిందని మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు ఇల్లందుల బేబి శ్రీనివాస్ పేర్కొన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను బేబి శ్రీనివాస్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 ఏళ్లలో పేదలకు ఇళ్లు ఇవ్వలేదన్నారు. అనేక మంది పేదలు ఇళ్లు లేక అవస్థలు పడుతున్నారన్నారు. ప్రస్తుత రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అర్హులందరికీ ఇందిరమ్మ పథకం కింద ఇళ్లు మంజూరు చేస్తుందన్నారు. లబ్ధిదారులు సకాలంలో ఇళ్లు నిర్మించుకొని ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇల్లందుల అశోక్, గొట్టే రాజు, వేల్పుల శేఖర్, వేల్పుల రాజేందర్ పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ



వృద్ధులకు దుస్తులు పంపిణీ చేస్తున్న దాతలు

జనగామ రూరల్: పట్టణంలోని రాజరాజేశ్వరీ వృద్ధాశ్రమంలో ఓడపల్లి శాంతాదేవి వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధులకు వస్త్రాలు, అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భర్త ఓడపల్లి నాగభూషణం కూతురు అల్లుడు రవళి భరత్, స్వప్నిల్ కుటుంబ సభ్యులు అమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు నల్ల వినోద్, బింగి నర్సింహులు, లఖాన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

‘మోదీ పాలనలోనే అభివృద్ధి సాధ్యం’



మాట్లాడుతున్న దేవరాయ ఎల్లయ్య



దేవరుప్పలలో మాట్లాడుతున్న నవీన్‌రెడ్డి

జనగామ రూరల్: మోదీ పాలనలోనే అభివృద్ధి సాధ్యమని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దేవారాయ ఎల్లయ్య అన్నారు. ఆదివారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్లో మండల అధ్యక్షుడు లద్దునూరి మహేష్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 11 సంవత్సరాల సుపరిపాలనలో దేశంలోని ప్రతి ఒక్కరికీ అభివృద్ధి ఫలాలు అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మార్క ఉపేందర్, విజయ్ భాస్కర్ రెడ్డి, మహేందర్, రమేష్, రవి, చెరుకూరి అనిల్, సంతోష్, నవీన్, బాలరాజు, క్రాంతి పాల్గొన్నారు.

పేదలకు బాసటగా..

దేవరుప్పుల : నిరుపేదలకు బాసటగా నిలిచేలా మోదీ పాలన కొనసాగుతోందని బీజేపీ జిల్లా కన్వీనర్ బాగాల నవీన్‌రెడ్డి అన్నారు. మోదీ పాలనకు 11 ఏళ్లు నిండిన సందర్భంగా ఆదివారం దేవరుప్పులలో మండల అధ్యక్షుడు బస్వ భాస్కర్ అధ్యక్షతన సంకల్పసభ నిర్వహించారు. పార్టీ ఉపాధ్యక్షుడు ఇల్లందుల భాస్కర్, మండల ప్రధాన కార్యదర్శి పన్నీరు రాజు, నాయకులు పెద్ద ఉప్పల్ రెడ్డి, గణేష్, శంకర్, ఐలయ్య, అనిల్ పాల్గొన్నారు

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

కొడకండ్ల: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని చైతన్యపర్చాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రంగా రాములు పార్టీ శ్రేణులు సూచించారు. మండలకేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఆదివారం ఉపేందర్ అధ్యక్షతన నిర్వహించిన విజయ సంకల్ప సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 11 ఏళ్ల బీజేపీ పాలనలో ఎనలేని సంక్షేమ కార్యక్రమాలు, సంస్కరణలు అమలు చేసినట్లు తెలిపారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా సమష్టిగా కృషి చేయాలన్నారు. సమావేశంలో బీజేపీ జిల్లా కార్యదర్శి సోమన్న, నాయకులు కోటేశ్వర్‌రావు, అంజనేయులు, రమేష్, మహేష్, ఉపేందర్, పరమేష్, కమలాకర్, అర్జున్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

గొల్ల కురుమలకు అవకాశాలు కల్పించాలి



గొల్లకురుమలతో మాట్లాడుతున్న వెంకటయ్య

రఘునాథపల్లి: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు గొల్ల కురుమలకు జనాభా ప్రాతిపాదికన సీట్లు కేటాయించాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు గుండా వెంకటయ్య, గద్ద రాజులు కోరారు. ఆదివారం మండలంలోని వెల్ది, అశ్వరావుపల్లి, జాఫర్‌గూడెంలో పెంపకందారులతో నిర్వహించిన సమావేశాల్లో వారు మాట్లాడారు. రాజకీయ పార్టీలు ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక గొల్ల కురుమల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తున్నారని ఆరోపించారు. ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వకపోవడం గొల్లకురుమలపై ఉన్న వివక్షతకు నిదర్శనమని ఆరోపించారు. స్థానిక ఎన్నికల్లో గొల్ల కురుమలు ఐక్యత చాటి తమ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో వెంటనే పెంపకందారుల సహకార సొసైటీ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ద్యావర మల్లయ్య, రావుల అశోక్, మరాఠి జంపన్న, గోదాల కనుకయ్య, కావటి మహేందర్, కావటి రాజు, ఎల్లబోయిన యాదగిరి, కోడెల శ్రీను, రాజు, కుమార్, సంపత్, రాములు, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





సమ్మేళనంలో నాటి ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

బచ్చన్నపేట: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో పదో తరగతి వరకు చదువుకున్న (1991–92 బ్యాచ్) పూర్వవిద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. గ్రామంలోని పాఠశాలను వేదికగా చేసుకొని 33 ఏళ్ల తర్వాత కలుసుకున్నారు. ముందుగా తమ గురువులు శేషత్వం అంజనేయులు, ఉప్పలోజు బ్రహ్మాచారి, తోట సుధీరలను సన్మానించారు. అమరవీరుల స్తూపాన్ని నిర్మించిన తోటి మిత్రుడు మేస్త్రీ కర్రె లక్ష్మీనారాయణ, వైద్యుడిగా స్థిరపడ్డ నాగరాజు, నాగాదిత్య, భాస్కర్‌రెడ్డి, అనురాధ, జయరాజు, ఉమ, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి, శ్రీనివాస్, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

నర్మెటలో 1997–98 బ్యాచ్..

నర్మెట: ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1997–98 పదో తరగతి పూర్తిచేసిన పూర్వ విద్యార్థులు మండలకేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా నాటి గురువులను సన్మానించి ఆశీర్వాదం పొందారు. గురువులు సుదర్శన్ రావు, మల్లారెడ్డి, ఉపేందర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, రాజానర్సింహారెడ్డి, రామచంద్రంలను సత్కరించారు. పార్వందిశర్మ, జహీరొద్దీన్, సంతోష్, బాల్‌రాజు, పవన్, శ్రీను, రఘు, ఉపేందర్, మంజుల, శ్రీలత పాల్గొన్నారు.

కస్తూర్బాలో వృత్తివిద్యా కోర్సు

- మౌలిక వసతులతో ఇంటర్‌లో నిర్వహణ
- ఎంపీహెచ్‌డబ్ల్యూ కోర్సులో ప్రవేశాలు



కస్తూర్బా పాఠశాల



పాఠశాలలోని వాటర్ ప్యూరిఫయర్ ప్లాంట్

నర్మెట: మండలంలోని మాన్‌సింగ్‌తండాలో కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని ప్రశాంత వాతావరణంలో విశాలమైన భవనంలో 2011లో ప్రభుత్వం ఏర్పాటు చేసింది. విద్యార్థినులకు మౌలిక వసతుల కల్పనలో భాగంగా వాటర్ ప్యూరిఫయర్ ప్లాంట్, వేడి నీటి గీజర్ (స్నానాల కోసం) సదుపాయం కల్పించారు. గత ఏడాది వరకు 200 మంది విద్యార్థినులతో ఉన్నత పాఠశాల వంద శాతం ఉత్తీర్ణతతో నిర్వహిస్తుండగా అప్‌గ్రేడ్‌లో భాగంగా 2025–26లో ఇంటర్ ఎంపీహెచ్‌డబ్ల్యూ (మల్టీపర్పస్ హెల్త్ వర్కర్) వృత్తి విద్యా కోర్సును ప్రారంభించారు. ఈక్రమంలో మొదటి సంవత్సరంలో 40 మంది బాలికల ప్రవేశాల కోసం సిబ్బంది ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మండలకేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోడల్ కళాశాలలో ఇంటర్ మీడియట్ విద్య కొనసాగుతుండగా కస్తూర్బాలో వృత్తి విద్యాకోర్సులు ప్రారంభం కావడంతో పలువురు హర్షం వ్యక్తం

అవకాశాన్ని వినియోగించుకోవాలి



ఇంటర్‌లో ఈఏడాది నుంచి వృత్తి విద్యాకోర్సుగా ఎంపీహెచ్‌డబ్ల్యూను ప్రారంభిస్తున్నాం. ఉద్యోగ ఉపాధి అవకాశాలున్న ఈ కోర్సును ఎంచుకునేలా విద్యార్థినులను తల్లిదండ్రులు ప్రోత్సహించాలి. నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికాహార భోజనం, శుభ్రమైన తాగునీరు, వేడి నీటి సౌకర్యం, పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, రెండు జతల యూనిఫాం, ట్రంకుపెట్టె, పరుపు, దుప్పట్లు ఉచితంగా అందిస్తున్నాం. ఐఎఫ్‌బీ ద్వారా డిజిటల్ విద్య, కంప్యూటర్‌లో స్కిల్స్, వృత్తి విద్యలో కళలు, యోగా, క్రీడలలో శిక్షణ ఇస్తున్నాం.

– బైరోజు రజిత, ఎస్ఓ

వల్మిడి దేవస్థానం మాజీ చైర్మన్ మృతి



సత్తయ్య (ఫైల్)

పాలకుర్తి టౌన్: మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, వల్మిడి దేవస్థానం మాజీ చైర్మన్ చారగొండ్ల సత్తయ్య ఆదివారం మృతిచెందారు. పాలకుర్తి గ్రామ పంచాయతీ మాజీ వార్డు సభ్యుడు సత్తయ్య మృతివార్త తెలుసుకున్న రాజ్యసభ మాజీ సభ్యుడు రాపోలు ఆనంద భాస్కర్, కాంగ్రెస్ నాయకులు గంగు కృష్ణమూర్తి, రాపాక సత్యనారాయణ, గిరిగాని కుమారస్వామి సంతాపం తెలిపారు.

ఎన్నిక

పాలకుర్తి టౌన్: టీడీపీ మండల అధ్యక్షుడిగా గజ్జెల్లి వెంకటేశ్వర్లు(ల్యాబ్ వెంకన్న) ఎన్నికయ్యారు. ఆదివారం మండల కేంద్రంలో ఆ పార్టీ సమావేశంలో మండల నూతన కమిటీని టీడీపీ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ ఆర్షనపల్లి విద్యాసాగర్‌రావు ప్రకటించారు. మండల ఉపాధ్యక్షుడిగా మహమ్మద్ యాకుబ్ పాషా, ప్రధాన కార్యదర్శి గుగులోతు రమేష్‌నాయక్, బోడిగే ప్రవీణ్, కార్య నిర్వాహక కార్యదర్శులుగా శ్రీనివాస్, ఉప్పలయ్య, పెంచలయ్య, కార్యదర్శులుగా సుధాకర్, వెంకన్న, కోశాధికారి ఘణపురం శ్రీకాంత్ ఎన్నికయ్యారు.

నివాళి

దేవరుప్పుల : మండలంలోని సీతారాంపురం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఉప సర్పంచ్ గుడుకుంట్ల మల్లయ్య భార్య కొమురమ్మ మృతి పొందగా బీఆర్ఎస్ నాయకులు ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మల్లయ్యను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు బస్వ సావిత్రి మల్లేషమ్, కొల్లూరి సోమన్న, బీఆర్ఎస్ మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు తీగల దయాకర్, చింత రవి, నాయకులు భిక్షపతి, మజార్ పాషా, హనుమంతు, బస్వ వెంకన్న, మహేష్, వీరాచారి, రవి, యాదగిరి, యాకుపాషా, రాజు, మల్లయ్య వీరన్న, యాకన్న పాల్గొన్నారు.

పరామర్శ

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ మున్సిపాలిటీ పరిధి శివునిపల్లి ఎస్సీ కాలనీకి చెందిన గుర్రం ఎల్లమ్మ అనారోగ్యంతో మృతిచెందగా మృతురాలి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఆదివారం పరామర్శించారు. ముందుగా ఆమె మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎల్లమ్మ అంతిమయాత్రలో పాల్గొని డప్పు కొట్టారు. సంతాపం తెలిపిన వారిలో శంకర్, దేవయ్య, యేసుబాబు, శ్రీను ఉన్నారు.

టెన్త్ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

జనగామ రూరల్: హిందూ కుమ్మరి శాలివాహన ప్రజాపతి ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ సహకారంతో ఆదివారం ఓ ఫంక్షన్ హాల్‌లో పదో తరగతి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు జివిలికపల్లి నరహరి మాట్లాడుతూ.. విద్యార్థులు పటిష్టమైన ప్రణాళికతో ముందుకెళ్లి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. శాంత లక్ష్మీ ఐఏఎస్ హైదరాబాద్ అకాడమీ డైరెక్టర్ ఓదెల రవికుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులు తమకు ఇష్టమైన రంగాల్లో ముందుకెళ్లాలని, తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలబిందెల నరసయ్య, నిడిగొండ నరేష్, కృష్ణమూర్తి, ఎలిశాల యాదగిరి, కొలిపాక సంపత్, దామెర యాదగిరి, నరసయ్య, శనిగరం నరసింహులు, 12 మండలాల నుంచి విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మహాధర్నాను జయప్రదం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న జోగు ప్రకాశ్

జనగామ రూరల్: పట్టణంలోని ఇందిరమ్మ ఇళ్లకు ఇంటి నంబర్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట 24 గంటల మహాధర్నాను జయప్రదం చేయాలని పట్టణ కార్యదర్శి జోగు ప్రకాశ్ పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణ కమిటీ సభ్యుడు కల్యాణం లింగం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టాలు ఇచ్చినప్పటికీ ఇంటి నంబర్లు ఇవ్వలేదని అనేక సార్లు అధికారులకు తెలిపినా ఫలితం లేదన్నారు. నంబర్లు వేయించాలని లేకపోతే ఆమరణ నిరాహారదీక్ష చేస్తామని తెలిపారు.

ఎమ్మెల్యే పల్లా కోలుకోవాలని పూజలు

జనగామ/తరిగొప్పుల/నర్మెట: జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి త్వరగా కోలుకోవాలని జిల్లా కేంద్రంలోని ఉండ్రుపుర సెంటినరీ బాప్టిస్ట్ చర్చిలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా ఎన్నికల అధికార ప్రతినిధి రావెల రవి, సీనియర్ నాయకులు పసుల ఏబేలు, పాస్టర్ బాబు రావు, సంఘ సెక్రెటరీ మంగోలి సైలాస్, ట్రెజరర్, యూత్ డైరెక్టర్ ప్రవీణ్ ఆదివారం ప్రార్థనలు చేశారు. సెయింట్ ఆంథోనీ చర్చిలో బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ రాజ్‌కుమార్ ప్రార్థనలు చేశారు.తరిగొప్పుల నాయకులు సోలిపూర్ నల్ల పోచమ్మ ఆలయంలో పూజలు చేశారు. జగన్మోహన్‌రెడ్డి, లింగం, సుదర్శన్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, జుంలాల్‌నాయక్, శ్రీనివాస్, యాదయ్య, సత్తయ్య, రాజారాం, పోషయ్య, రాజయ్య, రామరాజు, సురేందర్, మల్లయ్య, సారయ్య, రవి, రమేష్, హన్మంత్, తిరుపతి పాల్గొన్నారు. దివ్యాంగుల ఫోరం జిల్లా అధ్యక్షుడు పంతులు ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో మచ్చుపహాడ్ దుర్గమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు. రాజు, కనకయ్య, బాలరాజు, రవి, లింగయ్య, సదయ్య, వినోద్ ఉన్నారు.